క్లుప్తంగా

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సివిల్ జడ్జి ఎస్.మణి

కొత్తూరు: ప్రతివ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. స్థానిక ఏకలవ్య పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా మోసాలకు గురికాకుండా ఉంటారన్నారు. విద్యార్థి దశ నుంచి చట్టాలపై సమగ్ర వివరాలు తెలుసుకోవాలన్నారు. ఎస్సై అహమ్మద్, ఏపీపీ రహునాథ్, ఏజీపీలు రాడ రాజు, సూర్యారావు, డీటీ అనంతకుమార్, సుధాకర్, ధర్మారావు, న్యాయవాదులు రవికుమార్, ప్రసాదరావు, హరిబాబు, ఫాల్గుణరావు, ప్రిన్సిపాల్ రవికుమార్ ఉన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌కు బెంచీలు వితరణ



బెంచీలను అందజేసిన వైద్యుడు శరత్‌కుమార్

పాతపట్నం: పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల కోసం నాలుగు బెంచీలను దంత వైద్యుడు సలాన శరత్‌కుమార్ వితరణగా శుక్రవారం అందించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.నారాయణమూర్తి చేతులమీదుగా బెంచీలను సంబంధిత అధికారులకు శుక్రవారం అందజేశారు.

ఆక్రమణల పరిశీలన



ఆక్రమణలను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

పొందూరు: తండ్యాం–కొత్తకుంకాం పరిధిలో విస్తరించిన కొండ ప్రాంతంలో ఆక్రమణలో ఉన్న కొండ, జీడి తోటలను శుక్రవారం అటవీ శాఖాధికారులు పరిశీలించారు. కొండ, జీడితోటల ఆక్రమణలపై ఇటీవల గ్రామానికి చెందిన కొంత మంది యువకులు జిల్లా అటవీశాఖాధికారి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా అటవీ రేంజ్ అధికారి అప్పలనాయుడు, ఎఫ్‌బీవో శ్రీనివాసరావులు ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణలను తిరిగి పంచాయితీకి అప్పగించారు. మరోసారి ఆక్రమణలకు పాల్పడితే అటవీచట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరితో పాటు గ్రామస్తులు కె.భాస్కరరావు, ఫిర్యాదు చేసిన యువకులు ఉన్నారు.

రికార్డులు పరిశీలించిన ఎస్పీ రాధిక



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక

హిరమండలం: హిరమండలం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను సీఐ వేణుగోపాలరావును అడిగి తెలుసుకున్నారు. ఎస్సై జి.నారాయణ స్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి మందిరం ప్రారంభం



మందిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బూర్జ: లక్కుపురం గ్రామంలో సత్యసాయిగీత సుధ నూతన మందిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆమదాలవలస జోనల్ కన్వీనర్, బూర్జ ఎంపీపీ కర్నేన దీప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

బలద పాఠశాల సందర్శన

కొత్తూరు: బలద ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవోలు శ్రీనివాసరావు, గోవిందరావులు శుక్రవారం సందర్శించారు. టీఎల్ఎంను ఉపయోగించి ఉపాధ్యాయులు బోధన చేస్తున్నట్లు గుర్తించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. తనిఖీల్లో ప్యానల్‌టీమ్ శాంతారావు, తిరుపతిరావు, తవిటయ్య, ఉషారాణి, కృష్ణారావు, శంకరరావు ఉన్నారు.

రావిపాడులో వైద్య శిబిరం

జలుమూరు: ఫ్యామిలి డాక్టర్ ప్రోగ్రాంతో వృద్ధులు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జలుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. రావిపాడులో ఫ్యామిలి డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. పర్యవేక్షకులు చిన్నరాజులు, సిబ్బంది ఉన్నారు.



జలుమూరు: లింగాలవలసలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తదితరులు



సరుబుజ్జిలి: పెద్దసవలాపురంలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సీఎం జగన్‌తోనే ఉజ్వల భవిష్యత్



హిరమండలం: చొర్లంగిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: మామిడివలసలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు



నరసన్నపేట మూడో సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తదితరులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామ సచివాలయాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు అవసరమో వివరించారు. ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు చేకూరిన లబ్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. మరోసారి జగన్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.



ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలసలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ మొండేటి సుజాత, ఎంపీడీవో వాసుదేవరావు



కొత్తూరు: పారాపురంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: పాతపట్నం సచివాలయం-1 వద్ద సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి లక్ష్మిడిపేటలో పథకాలు వివరిస్తున్న మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్



మెళియాపుట్టి : సుంధర గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు: పొందూరు సచివాలయం-1లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం వర్తింపు

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- చిన్నలంకాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. చిన్నలంకాం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడంతోపాటు నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, ఎంపీడీవో ఎం.రవీంద్ర బాబు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, స్థానిక సర్పంచ్ సీర ప్రభావతి, నాయకులు గుమ్మడి రాంబాబు, బొడ్డేపల్లి నాగరాజు, బింగి కృష్ణ, సీర రంగారావు, బత్న కృష్ణమూర్తి, కొయ్యాన జగన్నాథం, సీర ఢిల్లీ రావు, సాయిబునాయుడు, గోవిందరావు, ఏగు రాజారావు, గేదెల వెంకటరమణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు గృహాలను సందర్శించాలి



మాట్లాడుతున్న పీడీ శాంతిశ్రీ

కొత్తూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని లబ్ధిదారుల గృహాలను సందర్శించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పీడీ శాంతిశ్రీ అన్నారు. మోట్టూరులో కొత్తూరు ప్రాజెక్టు స్థాయి కార్యకర్తల సమావేశం సీడీపీవో విమలకుమారి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు తినేవిధంగా వారిలో సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. కార్యకర్తలు సమయం పాలన పాటించాలన్నారు. కేంద్రాల నిర్వాహణపై ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. సీడీపీవో విమలకుమారి, సూపర్ వైజర్లు పాల్గొన్నారు

పాఠశాలలో దీపావళి సంబరాలు



దీపాలంకరణను చూస్తున్న చిన్నారులు

పాతపట్నం: మండల కేంద్రంలోని అచ్యుతాపురంలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో శుక్రవారం దీపావళి సంబరాలు నిర్వహించారు.

పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు, దీపాలు ఆలంకారణ చేశారు. చిన్నారులు నృత్యాలు చేసి అందర్ని ఆకట్టుకున్నారు. దీపావళి జరుపుకునే విధానాన్ని, పండుగ ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు ప్రభాకరరావు చిన్నారులకు తెలియజేశారు. పాఠశాల డీన్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంచుకోవాలి



టాపర్లకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని విశ్రాంత ఆర్ఐవో రుక్మాంగధరావు అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్థానిక జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలా చేయవద్దని సూచించారు. చావు పరిష్కారం కాదని అన్నారు. యాజమాన్య ప్రతినిధులు నిరంజన్, రంగారావు, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు కృష్ణారావు, ప్రవీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో టాపర్లకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

చెకుముఖి పరీక్షకు 2077 మంది హాజరు



ఉన్నత పాఠశాల కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నరసన్నపేట: చెకుముఖి సైన్స్ సంబరాల్లో భాగంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చెకుముఖి టాలెంట్ పరీక్షకు మండలంలో 2077 మంది హాజరయ్యారు. నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు 23 స్కూళ్లలో పరీక్షలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్‌ఎం వెంకటరావు పాల్గొన్నారు.

ముగిసిన పాఠశాల క్రీడలు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి పాఠశాల క్రీడలు శుక్రవారంతో ముగిశాయి. గురువారం బాలుర, శుక్రవారం బాలికలకు పోటీలను నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన వారంతా జోనల్ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు



సంఘటనా స్థలంలో క్షతగాత్రులు

బూర్జ: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన మదనాపురం–గోపిదేవిపేట గ్రామాల మధ్యలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇద్దరు వ్యక్తులు అపస్మారక స్థితిలో ఉండటంతో అటుగా వస్తున్న వారు గమనించి 108 వాహనానికి సమాచారం అందజేశారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు..పెద్దపేట పంచాయతీ జగన్నాథపురం గ్రామానికి చెందిన దూబ చిరంజీవి బైక్ నడుపుతుండగా ఎస్.మధుసూదనరావు వెనుక కూర్చుని సరుబుజ్జిలి వైపు నుంచి జగన్నాథపురం వస్తున్నారు. వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోవడంతో గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దిశ యాప్‌తో రక్షణ



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రసాదరావు

నరసన్నపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన దిశ యాప్ మహిళలకు రక్షణ అని నరసన్నపేట సీఐ బి.ప్రసాదరావు అన్నారు. స్థానిక ఎల్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు దిశ యాప్, చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని, మహిళ దిశ యాప్‌ను తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. ఏఎస్సై అశిరినాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు పాల్గొన్నారు.

చేప పిల్లలు పంపిణీ

బూర్జ: వైకుంఠపురం పంచాయతీ అల్లిపల్లిగూడ గ్రామంలో సర్పంచ్ బొడ్డేపల్లి వెంకటసత్యం ఆధ్వర్యంలో ఎస్టీ కులస్తులకు చేపపిల్లలను శుక్రవారం పంపిణీ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ పి.రాధ ముఖ్యఅతిథిగా హాజరై సీతంపేట ఐటీడీఏ ఆర్థిక సహాయంతో అందజేసిన 14 వేల చేప పిల్లలను స్థానింగా ఉన్న చెరువులో విడిచిపెట్టారు. ఏపీవో వి.రాజ్‌కుమార్, గ్రామ మత్స్య సహాయకుడు భాస్కరరావు

కొత్తూరు: మహసింగిగూడలో గిరిజన గ్రామంలో కూడా చేప పిల్లలను లబ్ధిదారులకు అధికారులు పంపిణీ చేశారు. ఐటీడీఏ ఆర్థిక సహకారంతో చేప పిల్లల పెంపకాన్ని చేపడుతున్నట్టు ఎంపీపీ సవర సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు చెప్పారు. ఆల్తి, గూనభద్రతో పాటు పలు పంచాయతీల్లో 27 వేల చేపిల్లలను విడిచిపెట్టారు. మత్స్యశాఖ ఎఫ్‌డీవో ముసలినాయుడు, వీఎఫ్ఏ రమేష్ పాల్గొన్నారు.

ప్రతిఇంటికీ మంచినీరు



సరుబుజ్జిలి: చిగురువలసలో కుళాయి పనులకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ సీతారాం

సరుబుజ్జిలి: ప్రతి ఇంటికీ మంచినీటిని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. చిగురువలస, వెన్నెలవలస గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించనున్న ఇంటింటికి కుళాయిలు, రక్షితమంచినీటి పథకం పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు.

మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానందమూర్తి, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, ఆర్‌డబ్లుఎస్ జేఈ పూర్ణమ్మ, ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్,బొడ్డేపల్లి హరి, ఇల్లాకుల సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: కొత్తవలసలో ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

రక్షిత పథకానికి శంకుస్థాపన

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. కొత్తవలస గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో రక్షిత మంచినీటి పథకం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిస్థానంలో కొత్త ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ మెట్ట నాగజ్యోతి, ఉప సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు కూటికుప్పల సన్యాసిరావు, నాయకులు మెట్ట ఆనందరావు, ఎన్ని రామచంద్రరావు, పేడాడ రమణ, తమ్మినేని వేణు, సోమరాజు తేజేశ్వరరావు, గురుగుబెల్లి నీలారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ ఎం.చంద్రమౌళి పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్‌కు అంత్యక్రియలు



సింహాద్రినాయుడుకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న అధికారులు

సరుబుజ్జిలి: విజయరాంపురం గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ నూక సింహాద్రినాయుడుకు ఢిల్లీలో విధి నిర్వహణలో గురువారం చనిపోయారు. ఆయన మృతదేశాన్ని స్వగ్రామానికి అధికారులు శుక్రవారం తీసుకొచ్చి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య భారతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొద్ది రోజుల క్రితమే స్వగ్రామం విజయరాంపురం సెలవుపై సింహాద్రినాయుడు వచ్చారు. తిరిగి రెండు రోజుల క్రితమే విధుల్లో చేరారు. ఇంతలోనే చనిపోవడంతో స్థానికంగా విషాదం నెలకుంది. అంత్యక్రియల్లో ఢిల్లీ నుంచి వచ్చిన సీఆర్‌పీఎఫ్ అధికారులతోపాటు స్థానిక ఎస్సై కూటికుప్పల కృష్ణప్రసాదు పాల్గొన్నారు.

